గాంధారి ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- రూ.25.45 లక్షల అపహరణ.. రాజస్థాన్‌లో ఒకరి అరెస్ట్.. మరికొందరి కోసం గాలింపు

కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేం ద్రంలోని ఎస్ బి ఐ ఏటీఎంలో రూ.25,45,900 నగదు చోరీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు.గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంయం త్రాన్ని ధ్వంసం చేసి నగదుతో ఉన్న ఐదు బాక్సులను అ పహరించిన ఘటనలో రాజస్థాన్‌కు చెందిన రషీద్ (30) ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం ధ్వంసం

అక్టోబర్ 10, 11 తేదీల మధ్య అర్ధరాత్రి గాంధారి మండ ల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏ టీఎంలో గుర్తుతెలియని వ్యక్తులుచోరీకి పాల్పడ్డారు.గ్యా స్ కట్టర్‌తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి, అందులో నగదుతో ఉన్న ఐదు బాక్సులను అపహరించారు.ఈఘ టనలో మొత్తం రూ.25,45,900 నగదు చోరీకి గురైనట్లు బ్యాంకు ప్రతినిధి ఫిర్యాదు చేయడంతో గాంధారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీ నివాసరావు పర్యవేక్షణలో ఐదు ప్రత్యేక పోలీసుబృందా లను ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజీలు,సాంకేతిక ఆ ధారాలు, నిందితులు ఉపయోగించిన వాహనం వివరా లను విశ్లేషిస్తూ దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ నింది తుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులోనిం దితులు నల్లరంగు మహీంద్రా స్కార్పియో వాహనాన్ని ఉ పయోగించినట్లు, పోలీసుల కళ్లుగప్పేందుకు వివిధవా హనాలకు చెందిన నంబర్ ప్లేట్లను మార్చుతూ చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. సెప్టెంబర్ 2026లో



కరీంనగర్ ప్రాంతంలోని రెండు ఎస్‌బీఐ ఏటీఎంల వద్ద కూడా గ్యా స్ కట్టర్లతోచోరీలకుపాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

రాజస్థాన్‌లో నిందితుడి అరెస్టు

గాంధారి ఏటీఎం చోరీ అనంతరం నిందితులు స్కార్పి యో వాహనంలో తెలంగాణ నుంచి మహారాష్ట్ర మీదు గా రాజస్థాన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. రాజ స్థాన్‌లోని చేచాట్ పోలీసులు వాహన తనిఖీల సంద ర్భంగా బారికేడ్లతో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయ త్నించగా, టైరు దెబ్బతినడంతో నిందితులు వాహనాన్ని వదిలి నగదు ఉన్న బ్యాగుతో పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ క్రమంలో రాజస్థాన్‌కు చేరుకున్న కామారె డ్డి పోలీసు బృందాలు అక్టోబర్ 20న సాయంత్రం బరో డామేవ్ సమీపంలోని భరత్‌పూర్ రోడ్డుపై బస్సు కోసం వేచి ఉన్న రషీద్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నా యి. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి ట్రాన్సి ట్ వారెంట్‌పై కామారెడ్డికి తీసుకొచ్చారు.అక్టోబర్ 21న రాజస్థాన్‌లోని చేచాట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న నల్లరం గు స్కార్పియో వాహనాన్ని గుర్తించి, అందులోని గ్యాస్ కట్టింగ్ పరికరాలు, ఇతర పనిముట్లను స్వాధీనం చేసు కున్నారు. వాహనం వెనుక సీటు కింద దాచిన ఇనుప క త్తులు, ఇనుప రాడ్‌ను కూడా పోలీసులు స్వాధీనం చే సుకున్నారు.

మిగతా నిందితుల కోసం గాలింపు

అరెస్టయిన రషీద్ (30) రాజస్థాన్‌కు చెందినవాడిగా పో లీసులు గుర్తించారు.ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. అరెస్టయిన నిందితుడిని అ క్టోబర్ 26న న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తె లిపారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

అంతర్రాష్ట్ర ఏటీఎం చోరీ కేసు దర్యాప్తులో కీలకంగా వ్య వహరించిన ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు, సీసీఎస్ ఇ న్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సైలు ఆంజనేయులు, పు ష్పరాజ్, ఐటీ కోర్ ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సీసీఎస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, సదాశివన గర్ కానిస్టేబుల్ అజ్హర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

విశ్వభారతి విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : చిన్నారులపై జరిగే లైంగిక వేధింపుల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి ఎన్. వెంకట్ సచిన్ రెడ్డి సూచించారు.సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ, గోదావరిఖని ఆధ్వర్యంలో సోమవారం విశ్వభారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి ఎన్. వెంకట్ సచిన్ రెడ్డి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులపై జరిగే లైంగిక వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను వినియోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా, జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి, ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఏయే ఫోన్ నంబర్లను సంప్రదించాలి అనే విషయాలను వివరించారు. విద్యార్థులు తమకు తెలిసిన విషయాలను తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ఇతరులకు కూడా తెలియజేసి చైతన్యం కల్పించాలని కోరారు.విశ్వభారతి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయుడు బందారపు తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని సీనియర్ న్యాయవాది జి. భూమయ్య, న్యాయవాది లావణ్య, ఎన్టీపీసీ టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ స్రవంతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.తమ పాఠశాలలో ఇటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు విలువైన విషయాలను వివరించడం సంతోషంగా ఉందని పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించిన జూనియర్ సివిల్ జడ్జికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 500 మంది రోగులకు అన్నదానం

- పౌర్ణమి వేళ అన్నదాన సేవ అభినందనీయం.
- పేదలకు అన్నదానం చేయడం గొప్ప సేవ.
- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ : వెంకటేశ్వర్లు.



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: పౌర్ణమి సందర్భంగా పేదలకు అన్నదా నం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమ ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా క్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయం ఆధ్వ ర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మ కంతో అనేకమంది పేదలు వైద్యం కోసం వస్తుంటారని తె లిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేయడంఎంతో ఉపయుక్తమనిపేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వా న్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సే వాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యు డు డాక్టర్ బాలు, ఆలయ కమిటీ సభ్యులు,వైద్య సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

- 5600 నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం.
- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ: ఎన్. రాజు.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మల్కాపూర్ గ్రామ శివా రులో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి 5600 నగదు, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎన్. రాజు తెలిపారు. సోమవారం పేకాట ఆడుతున్నట్లు అందిన పక్కా సమాచారంతో సి బ్బందితో కలిసి పేకాట శిబిరం పై దాడి చేశామన్నారు. ఈ దాడిలోదొరికిన నలుగురిపై కేసునమోదు చేసిఅరెస్టు చేశామన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలి

- గోపాల్‌పేట్‌లో భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరంన్యూస్: భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయడం తో పాటు, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కారానికి సంఘం అండగా ఉంటుందని భవన నిర్మాణ రంగ కా ర్మికుల సంఘం నాయకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం గోపాల్‌పేట్ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులోవారు మాట్లాడారు.ఈ సందర్భంగా కార్మికులకు ప్రభుత్వం అం దిస్తున్న సంక్షేమ పథకాలు, ఆగిపోయిన క్లెయిమ్స్ పరి ష్కార విధానం, సంఘంలో సభ్యత్వం పొందడం వల్ల క లిగే ప్రయోజనాలపై వివరించారు. కార్మికులు తమ హ క్కులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాల ని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్మి కుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హ క్కుల సాధనకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని నా యకులు పేర్కొన్నారు. కార్మికులందరినీ సంఘటితం చే సి,వారి సమస్యల పరిష్కారానికి మరింత బలోపేతంగా ముందుకు సాగేందుకు త్వరలో నాగిరెడ్డిపేట్ మండల క మిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిం చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఉప్పు సాయికుమార్, జిల్లా నాయకులు తన్నీరు చి రంజీవి,ఎం.నారాయణ,సీనియర్ నాయకులు మల్కిపో చయ్య, అబ్దుల్ రజాక్, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ పాషా, అన్వర్, రాజు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

3వ వార్డులో పేదల సొంతింటి కలకు తొలి అడుగు

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 3వవార్డులో పేదలసొం తింటి కల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సోమవారం మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, స్థానిక కౌన్సిలర్ కౌసర్ ఉన్నిసా అబ్దుల్ రఫీక్ ల చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు బెల్దార్ తుకారం, బెల్దార్ సోనీ భర్త అభిమాన్,బెల్దార్ తు లసి భర్త అర్జున్, కర్ణం నాగమణి ల నూతన గృహ నిర్మా ణాలకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడు తూ సొంతఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మఇళ్ల పథకం ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తోందని,ప్రభు త్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పేదలు తమ సొం తింటి కలను నెరవేర్చుకునే అవకాశం లభిస్తోందని తెలి పారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకా ల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని, పేద కు టుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంద ని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగాపూ ర్తిచేసుకొని లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో సంతోషం గా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున సిపల్ కౌన్సిలర్లు సిద్ది శ్రీధర్ గుప్తా,సయ్యద్ గఫార్,ఆట్క రి చంద్రయ్య, గాదె తిరుపతి, డిసిసి ఉపాధ్యక్షుడు మం చిర్యాల విద్యాసాగర్, అబ్దుల్ రఫీక్, ప్రశాంత్ గౌడ్, ము హమ్మద్ వసీం తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

- జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఔదా ర్యం.. కృతజ్ఞతలు తెలిపిన సిర్గాపూర్ గ్రామ ప్రజలు.



సంగారెడ్డి జిల్లా / సిర్గాపూర్ / అక్టోబర్ 26 / అక్షరం న్యూస్:సిర్గాపూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుఱ్ఱపు మచ్చేందర్ రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి తనవం తు సహకారం అందించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల తనకున్న ఆసక్తిని చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడంపై గ్రామ ప్రజలు హర్షం వ్య క్తంచేశారు.ఈసందర్భంగా గ్రామ ప్రజలుమాట్లాడుతూ, దేవాలయాలుగ్రామాల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్యఐక్యతను బలోపేతం చేస్తాయని పే ర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీ యమన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గుఱ్ఱపు మచ్చేందర్ రూ.2 లక్షల విరాళం అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ఆలయ నిర్మాణం పూ ర్తయితే భక్తులకు పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ని ర్వహించుకోవడానికి మరింత అనుకూలంగా ఉంటుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిం చిన గుఱ్ఱపు మచ్చేందర్‌కు సిర్గాపూర్ గ్రామ ప్రజలు ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక, ఆధ్యాత్మిక కా ర్యక్రమాలకు తనవంతు సహకారం అందించడం పట్ల ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిర్గాపూ ర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ బసవరా జు పటేల్, సంజురావు పటేల్, అంజ గౌడ్, సాయిలు, కి రణ్ రావు పటేల్, కృష్ణ డాక్టర్, పుండరికం, సంగమేష్, నామ్దేవ్, చిన్న నారాయణ సెట్, చాకలి సాయిలు, నరేష్ సెట్, హన్మండ్లు, నరేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొ న్నారు.

ఖోఖో విద్యార్థుల పతకాల పంట

- రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఐదుగురు విద్యార్థుల ఎంపిక.



సంగారెడ్డి జిల్లా/నిజాంపేట/అక్టోబర్ 26/అక్షరం న్యూ స్: ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ కుస్తీ పోటీ ల్లో నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సంగారె డ్డి జిల్లా నిజాంపేట పాఠశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లోఅండర్-19 విభాగంలో ఐదుగురు విద్యార్థు లు బంగారు పతకాలుసాధించగా,మరో విద్యార్థి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఫహీం, శివ,అమన్, అయాన్, భూమేష్ .బంగారు. పతకాలు సాధించగా ,రేహాన్. వెండి పతకాన్ని గెలుచుకున్నాడు. వీరిలో ఐదుగురు వి ద్యార్థులు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కళాశాలల వ్యా+ఖీ ప్రధాన కార్యదర్శి గణపతి, కుస్తీకోచ్ మూడ్ జైపాల్,పీడీవిఠల్.నాయక.తెలిపారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొన నున్నట్లుపేర్కొన్నారు. జిల్లాస్థాయిలోపతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాములు, వ్యాయామ ఉపాధ్యాయులుఅజీజ్, సంతోష్‌తో పాటు పాఠశాల సిబ్బందిఅభినందించారుఈపోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పీడీలు, పీఈటీ లు,ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

- నారాయణఖేడ్ కోర్టు జడ్జి ఎం. హిమబిందు.



సంగారెడ్డి జిల్లా / నారాయణఖేడ్ / అక్టోబర్ 26 / అక్షరంన్యూస్ : రాజ్యాంగం,న్యాయ చట్టాలపై ప్రతి ఒ క్కరూ అవగాహనకలిగిఉండాలని నారాయణఖేడ్ ము న్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జిఎం.హిమబిందుఅన్నారు .సో మవారంనారాయణఖేడ్ పట్టణంలోని జిల్లాపరిషత్ఉ న్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ సాధికారత స దస్సులోఆమె ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆమెమాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే పౌరుల హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగం, న్యాయచట్టాలపై అవగాహనపెంపొందించుకోవాలనిసూచించారు.మహిళలరక్షణకోసంరూపొందిం చినచట్టాలగురించివిద్యార్థినులుతెలుసుకోవాలని,ఎలాంటిఅన్యాయంజరిగినాభయ పడకుండాచట్టపరమైనసహాయంపొందాలని.తెలిపారు.సామాజికమాధ్యమాలను ఉపయోగించేటప్పుడువిద్యార్థులుఅప్రమత్తంగాఉండాలని,అపరిచితులకువ్యక్తిగత వివరాలుతెలియజేయకూడదనిసూచించారు.ఆన్లైన్లోవచ్చేసమాచారాన్నిపరిశీలి ంచకుండానమ్మకూడదని, అనవసరమైన ప్రలోభాలకు లొంగకూడదని హితవు పలికారు.అనంతరం విద్యార్థులతో న్యాయపరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞచేయించారు. బార్అసోసియేషన్ అధ్యక్షుడు మారుతీ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సై బర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచితులు పంపించే(ఏపీకే)ఫైళ్లను తెరవకూడదని, వాట ిద్వారా వ్యక్తిగతసమాచారం దుర్వినియోగమయ్యే ప్ర మాదం ఉందని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లను బాధ్య తాయుతంగా ఉపయోగించాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూ, ఉపాధ్యాయుల సూచనలుపాటించి, క్రమశిక్షణతో చదివిఉన్నతలక్ష్యాలనుసాధించాలనిఅన్నారు.ఈకార్యక్రమంలోన్యాయవాదిభోజిరె డ్డి,పాఠశాలప్రధానోపాధ్యాయుడు మన్మధ కిషోర్, ఉపాధ్యాయు లు యాదగిరి, చంద్రశేఖర్, రాజయ్య, రాజశేఖర్ తదిత రులు పాల్గొన్నారు.


పేదల ఇంట సంతోషాల వెలుగులు.. ఇందిరమ్మ ఇళ్లతో కల సాకారం

- ఎల్లారెడ్డిలో నూతన గృహప్రవేశాల్లో పాల్గొన్న మున్సిప ల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపు తోందని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అ న్నారు.ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిం చిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సం దర్భంగా పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ, సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం చిరకాల స్వప్నమని, ఇందిరమ్మ ఇళ్ల ప థకం ద్వారా ఆ కల నెరవేరుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పేద కుటుంబాల కు ఎంతో అండగా నిలుస్తోందన్నారు. నూతన గృహాల్లో కి అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబాల్లో కనిపిస్తు న్న ఆనందం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తెలియజేస్తోందని అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అ భివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తున్నారని తెలిపారు. ఆయన సూచనల మేర కు అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. పేద ప్రజల సంక్షే మానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా మున్సి పల్ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తా రని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ క మిషనర్ జె. జగ్జీవన్, డీసీసీ ఉపాధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, కౌన్సిలర్లు అట్కూరి చంద్రయ్య, సయ్యద్ గ ఫార్, సిద్ధి శ్రీధర్, గాదె తిరుపతి, దశరథ్, కాంగ్రెస్ నాయ కులు ప్రశాంత్ గౌడ్, రఫీక్, తమ్మల శ్యామ్, శంకరయ్య, వసీమ్, కోఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఒకే ఒక్క ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లారెడ్డి రెవెన్యూ డి విజనల్ అధికారి (ఆర్డీఓ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఒక ఫిర్యాదు అందింది.ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం ఒక దరఖాస్తును అధికారులు స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు ఉన్నట్లు కార్యాలయ అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టి కి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ప్ర జావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికిచర్యలు తీసుకుంటామని తెలిపారు.

వినాయకపురంలో మట్టి మాఫియా ఆగడాలు!

- రాత్రింబవళ్లు తవ్వకాలు.. పట్టించుకోని అధికార యంత్రాంగం?
- అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 26 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట నియోజకవర్గంలోని వినాయకపురం--ఆసుపాక మార్గం మధ్య మట్టి తవ్వకాల వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండానే మట్టిని తవ్వి తరలిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

వినాయకపురం--ఆసుపాక మార్గం పరిసరాల్లో మట్టి తవ్వకాలు రాత్రింబవళ్లు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తవ్వకాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

భారీ వాహనాలతో ఇబ్బందులు

మట్టి తరలింపునకు భారీ వాహనాలు వినియోగించడం వల్ల రహదారుల పరిస్థితి, ప్రజల రాకపోకల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తవ్వకాలు, మట్టి రవాణా వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రశ్నలకు సమాధానం ఏది?

మట్టి తవ్వకాలపై స్థానిక రిపోర్టర్లు సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా, ఆయన ఎగతాళి ధోరణిలో సమాధానమిచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, నిబంధనలపై స్పష్టమైన సమాచారం వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయి విచారణకు డిమాండ్

మట్టి తవ్వకాలపై వస్తున్న ఆరోపణలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి: భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి

- నషా ముక్త భారత్ అభియాన్లో భాగంగా విద్యార్థులకు అవగాహన.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్: యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి బం గారు భవిష్యత్తునునాశనం చేసుకోవద్దని విజన్ స్వ చ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, పీర్దోస్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నషా ముక్త భారత్ అభియా న్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంవల్ల అనే క అనారోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు విద్య, కు టుంబ జీవితం, సామాజిక సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. మత్తు పదార్థాలను విక్ర యించినా, వినియోగించినా సంబంధిత చట్టాల ప్రకారం శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థ లు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చదువుపై దృ ష్టి సారించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవి తంలో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. మ త్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావా లని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- తూర్పు బజారులో వాల్మీకి ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం
- వాల్మీకి బాయ్ తూర్పు బజార్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 26 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు బజారులో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూర్పు బజారులోని వాల్మీకి ఆలయం వద్ద వాల్మీకి బాయ్ తూర్పు బజార్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షిని స్మరించుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి సేవలను స్మరించుకుంటూ వేడుకలు

వాల్మీకి జయంతిని పురస్కరించుకుని తూర్పు బజారులోని వాల్మీకి ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వాల్మీకి బాయ్ తూర్పు బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జెండా ఆవిష్కరణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్థానికంగా పండుగ వాతావరణం నెలకొనగా, కార్యక్రమంలో పాల్గొన్న వారు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్ హాజరయ్యారు. వీరితో పాటు అశ్వారావుపేట మున్సిపాలిటీ నాలుగో వార్డు కౌన్సిలర్ కట్ట సింధు, 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మోర్ల రాజేశ్వరి పాల్గొన్నారు. స్థానిక నాయకులు కట్ట శ్రీను, మోర్ల వెంకన్న కూడా కార్యక్రమానికి హాజరై వేడుకల్లో భాగస్వాములయ్యారు.

యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమం

వాల్మీకి బాయ్ తూర్పు బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూర్పు బజారులో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధుల పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది.

స్థానికుల భాగస్వామ్యంతో వేడుకలు

వాల్మీకి ఆలయం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో స్థానికులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాల్మీకి బాయ్ తూర్పు బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తూర్పు బజారులో సందడి నెలకొల్పాయి.

వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక శిక్షణ

- ఫారం పాండ్స్ నిర్మాణంపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన
- రైతులకు నీటి పాదుపుపై సూచనలు చేసిన ఏపీఓ రామచంద్రరావు



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 26 / అక్షరం న్యూస్ :వ్యవసాయంలో వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని వినాయకపురం పరిధిలో ఏపీఓ రామచంద్రరావు ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఫారం పాండ్స్ ప్రాధాన్యతపై అవగాహన

వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకునేందుకు ఫారం పాండ్స్ (పంట కుంటలు) ఎంతో ఉపయోగపడతాయని ఏపీఓ రామచంద్రరావు వివరించారు. వీటి ద్వారా వర్షపు నీటిని సంరక్షించి, అవసరమైన సమయంలో సాగునీటిగా వినియోగించుకోవచ్చని తెలిపారు.

క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ శిక్షణ

పంట కుంటల నిర్మాణానికి సంబంధించి క్షేత్రస్థాయిలో మార్కింగ్ వేసి, పనుల గుర్తింపు, కొలతలు, మార్కింగ్ విధానాలపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. పనులను సక్రమంగా చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక అంశాలను వివరించారు.

సాగునీటి అవసరాలకు వర్షపు నీటి వినియోగం

వర్షాభావ పరిస్థితుల్లో, ఎండ తీవ్రత పెరిగినప్పుడు పంట కుంటల్లో నిల్వ చేసిన నీరు పంటలకు ఉపయోగపడుతుందని రామచంద్రరావు పేర్కొన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

రైతులకు అవగాహన కల్పించాలని సూచన

రైతులకు పంట కుంటల ప్రాధాన్యతను వివరించి, వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయకపురం పరిధిలోని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎల్లారెడ్డి మున్సిస్ మెజిస్ట్రేట్ : ఎం.. సుష్మ




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 26/అక్షరం న్యూస్:

బాలికలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అన్యాయం లేదా వేధింపులు ఎదు రైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి న్యా య సహాయం పొందాలని ఎల్లారెడ్డి మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎం.సుష్మ సూచించారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యే క న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులకు బాలల హక్కులు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాల్యవివాహాలనిషేధం, బాలలపై జరిగే వేధింపుల నుం చి రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై అవ గాహన కల్పించారు. ముఖ్యంగా బాలలపై లైంగిక నేరా ల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం--2012 గురించి వివరించారు.18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగిక వే ధింపులు, లైంగిక దాడులు, ఇతర లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని తెలిపా రు. ఈ చట్టం ప్రకారం బాలలపై జరిగే లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవ కాశం ఉందని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురై నప్పుడు బాధిత బాలబాలికలను నిందించకుండా, వారి కి అండగా నిలవాలని సూచించారు.బాలల గుర్తింపును గోప్యంగా ఉంచడం, వారి పట్ల సున్నితంగా వ్యవహరిం చడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అనుచితంగా తాకినా, బెదిరిం పులకు పాల్పడినా లేదా ఆన్‌లైన్‌లో లైంగిక వేధింపుల కు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, లేదా సంబంధిత అధికారులకు తెలియజే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అ డ్వకేట్ సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.నర్సింలు,అధ్యాపక బృందం,విద్యార్థినిలు పాల్గొ న్నారు.

మైనారిటీలకు అంతిమయాత్ర వాహనం మంజూరు చేయాలి

- పెద్దపల్లిఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేత.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 26/అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణ ముస్లిం మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, మృతదేహాలను తరలించేందుకు అంతిమయాత్ర వాహనాన్ని మంజూరు చేయాలని కోరుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకి మైనారిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో సుమారు 7 మసీదులు ఉండగా, దాదాపు 20 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. పట్టణంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు ప్రత్యేకంగా అంతిమయాత్ర వాహనం అందుబాటులో లేకపోవడంతో, మరణాలు సంభవించిన సమయంలో మృతదేహాలను తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి వస్తోందని, దీంతో మృతుల కుటుంబాలు అదనపు ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా, మందమర్రి పట్టణ ముస్లిం మైనారిటీ ప్రజలకు ఉపయోగపడే విధంగా అంతిమయాత్ర వాహనాన్ని మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ముస్లిం మైనారిటీలకు అంతిమయాత్ర వాహనం మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండీ ఈషాక్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎండీ పాషా, యువ నాయకులు జావిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతు పట్టా భూమి ఆక్రమణ!

- సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి నాయబ్ తహశీల్దార్ సూర్యు కు బాధితుడి వినతి...



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 26/ అక్షరం న్యూస్:-

ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూమిని కొందరు ఆక్రమించారని ఆరోపిస్తూ మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతు వేల్పుల కిష్టయ్య సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ సూర్యకు ఫిర్యాదు చేశారు. తన భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి. ఆక్రమణ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన తనకు 1995--96 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే నంబర్ 353లో 12 గుంటల భూమికి పట్టా మంజూరు చేసిందన్నారు. అయితే తనకు కేటాయించిన భూమిని వడ్లకొండ రమేష్, వడ్లకొండ శ్రీకాంత్, సంతోష్, నైర మొండే యాదగిరి, గడ్డ కిషన్ ఆక్రమించారని ఆరోపించారు.ఈ సమస్య పరిష్కారం కోసం పలుమార్లు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ తనకు న్యాయం జరగలేదని కిష్టయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి భూమిని సర్వే చేసి పట్టా రికార్డుల ఆధారంగా హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. తన భూమిని ఆక్రమించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని. వర్తించే పక్షంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.రైతు వేల్పుల కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన నాయబ్ తహశీల్దార్ సూర్య.. ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత భూ రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం.

ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 26/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో “విజిలెన్స్ అవగాహన వారోత్సవాల” కార్యక్రమాన్ని సోమవారం రోజున ఇంచార్జ్ జీఎం జి.ఎల్. ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఇంచార్జ్ జీఎం జి.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం “నిజాయితీతో సమృద్ధి” అనే ప్రధాన నినాదంతో ఈ నెల అక్టోబర్ 26 నుండి నవంబర్ 1వ తేదీ వరకు మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు మరియు కార్యాలయాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను విస్తృతంగా నిర్వహించబోతున్నామని తెలిపారు.స్వతంత్ర భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఈ అవగాహన వారోత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. ఏ సంస్థ లేదా వ్యవస్థలోనైనా లక్ష్యాలు ఎంత ఉన్నతంగా ఉన్నప్పటికీ, ప్రణాళికలు ఎంత పకడ్బందీగా రూపొందించినప్పటికీ... వాటి అమలులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు మరియు అధికార దుర్వినియోగం వంటివి చోటు చేసుకుంటే సంస్థ ఆశించిన లక్ష్యాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి వల్ల ఉద్యోగుల్లో నైతిక ధైర్యం దెబ్బతింటుందని, ఇది సంస్థ మనుగడకే ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి మరియు అధికారి విధి నిర్వహణలో పారదర్శకత, నిజాయితీ మరియు జవాబుదారీతనాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అక్రమాలు, అవకతవకల నివారణ అత్యంత ముఖ్యమైనదని భావించి సింగరేణిలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ విభాగం తనవంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తోందని, ఉద్యోగులను నిరంతరం చైతన్యపరుస్తుందని కొనియాడారు. సింగరేణి సంస్థను పురోగతి పథంలో నడిపించడానికి, ప్రతి ఒక్కరూ నిజాయితీని ఒక జీవన విధానంగా మార్చుకొని, సంస్థ అభివృద్ధికి పునరంకితం కావాలని కోరారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తో (విజిలెన్స్) పౌరుల సత్య నిష్ఠ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మరియు దాగం మల్లేష్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ రవి, డి జీ ఎం (పర్సనల్) సిహెచ్.అశోక్, కమ్యూనికేషన్ సెల్ అండ్ సేవ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సీనియర్ పి ఓ, సత్యనారాయణ, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ గీతిక, జిఎం ఆఫీస్ ఉన్నత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

- రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి పద్మ..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్:-

యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉండటంతో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన 'కేతి బచావో అభియాన్' కార్యక్రమంలో ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.భూగర్భ జలాలు తగ్గడం వల్ల విద్యుత్తు ఉత్పత్తి సరఫరాపై ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు.అలాగే ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవడంతోపాటు పీఎం కిసాన్ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఏఈఓ కమల్‌హాసన్, సర్పంచి మాచర్ల కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రామగుండం సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్షతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చర్చలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.రామగుండం నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్నూర్‌లో ఘనంగా ప్రారంభమైన కార్తీక మాసం ప్రభాత ఫేరీ



మద్నూర్ / అక్టోబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి): కార్తీక మాసం సందర్భంగా మద్నూర్ గ్రామంలో ప్రతీ సంవత్సరం కొనసాగుతున్న పవిత్ర ప్రభాత ఫేరీ భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, భక్తి గీతాలతో గ్రామ వీధులను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం గ్రామంలో భక్తిభావాన్ని చాటిచెప్పింది.

తెల్లవారుజామునే భక్తుల సందడి

ప్రతిరోజూ ఉదయం 4:50 గంటలకు శ్రీ బాలాజీ మందిరం నుంచి ప్రభాత ఫేరీ ప్రారంభమవుతుంది. భక్తులు భజనలు చేస్తూ, భక్తి గీతాలు ఆలపిస్తూ గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటిస్తారు. మార్గమధ్యంలో ఉన్న మందిరాల వద్ద మంగళహారతులు నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉదయం 6 గంటలకు తిరిగి శ్రీ బాలాజీ మందిరానికి చేరుకుని మంగళహారతి కార్యక్రమంతో ప్రభాత ఫేరీని ముగిస్తారు.

45 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం

కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ప్రభాత ఫేరీ సుమారు 45 ఏళ్లుగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. సుమారు నలుగురు భక్తులతో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నేడు వందలాది మంది భక్తులు పాల్గొనే స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం గ్రామ ప్రజల్లో భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని తెలిపారు.

పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న భక్తులు

ఈ ప్రభాత ఫేరీలో పెద్దలు, మహిళలు, యువకులు, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తెల్లవారుజామున భజనలు చేస్తూ గ్రామంలోని ఆలయాలను సందర్శించడం, మంగళహారతులు నిర్వహించడం ద్వారా కార్తీక మాస ప్రత్యేకతను చాటుతున్నారు. భక్తుల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం ప్రతీ సంవత్సరం మరింత ఉత్సాహంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో పంతులు శంకుబా అప్ప, నిర్వాహకులు గోవింద్ సెట్ కాకా, హనుమాన్ శర్మ, సురేష్ సెట్ మోదాని, సురేష్ ఉడుతావార్, రచ్చబర్ కుశాల్ కుమార్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.కార్తీక మాసం సందర్భంగా కొనసాగుతున్న ఈ ప్రభాత ఫేరీ మద్నూర్ గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది.

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎన్టీపీసీ రామగుండం చిన్నారులు



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ ఎంపిక పోటీలు ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌లోని స్కేటింగ్ రింక్‌లో అక్టోబర్ 25న నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల సహకారంతో జిల్లా స్కేటింగ్ సంఘం, క్రీడా మండలి సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించాయి. ఉమ్మడి కరీంనగర్ ప్రాంతంలోని నాలుగు జిల్లాల నుంచి సుమారు 80 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.నాలుగు నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు ఇన్‌లైన్, క్వాడ్ విభాగాల్లో రింక్, రోడ్డు పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాజెక్టు ఆపరేషన్స్ విభాగం సీజీఎం ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్టీపీసీ అధికారులు, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ ఎంపిక పోటీల్లో ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌కు చెందిన నలుగురు చిన్నారులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించారు. హైదరాబాద్‌లో నవంబర్ 12 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు.చిన్నారుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నతస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పించేందుకు ఎన్టీపీసీ చేస్తున్న కృషికి ఈ పోటీలు నిదర్శనంగా నిలిచాయి.

రామగుండంలో నేడు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 996 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంగళవారం పంపిణీ చేయనున్నారు. గృహ నిర్మాణ శాఖ, రామగుండం నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్టీపీసీ పీటీఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.రామగుండం నగర పాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై 996 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయనున్నారు.

కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల సాకారం

- విలాస్ గైక్వాడ్



మద్నూర్ / అక్టోబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రాజాబాయి విలాస్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం ఇంటి నిర్మాణానికి పునాది పనులు ప్రారంభించారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ఈ సందర్భంగా విలాస్ గైక్వాడ్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితకాల కల అని, ఆ కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపట్టడం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కాంతారావు కృషితో గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నియోజకవర్గంలోని గ్రామాల్లో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నారని విలాస్ గైక్వాడ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేని కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక అవకాశంగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గత పాలకులపై విమర్శలు

గత పాలకుల హయాంలో పేదలకు ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరులో తగిన ప్రాధాన్యత లభించలేదని విలాస్ గైక్వాడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, గృహ నిర్మాణం, ఆహార భద్రతకు సంబంధించిన పథకాల అమలుపై దృష్టి సారిస్తోందని తెలిపారు. పెద్ద టాక్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ జరగడంతో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం నెలకొంది. ఇంటి నిర్మాణ పనులు పూర్తయి సొంతింటి కల నెరవేరాలని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. శంకర్, గంగాధర్ పాల్గొన్నారు.

భద్రాచలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం అక్టోబర్ 26 (అక్షరం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇ. శరత్ తన బృందంతో కలిసి వివిధ హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు మరియు ఆహార భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించారు. తనిఖీల సందర్భంగా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన ఒక దుకాణాన్ని సీజ్ చేయడంతో పాటు, తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు కార్యకలాపాలు నిలిపివేయాలని సస్పెన్షన్ నోటీసు జారీ చేశారు. అలాగే, పరిశుభ్రత లోపాలు మరియు ఇతర ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన 3 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేసి, లోపాలను నిర్దేశిత సమయంలో సరిదిద్దుకోవాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా వివిధ ఆహార పదార్థాలకు సంబంధించి 7 నమూనాలను సేకరించి (లిఫ్ట్ చేసి) పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపేందుకు చర్యలు చేపట్టారు. ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

కొప్పూర్‌కు కోరమండల్ చేయూత.. ఆర్వో ప్లాంట్ ప్రారంభం

- గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం: ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి..
- గ్రామ అభివృద్ధికి సంస్థల సహకారం అభినందనీయం: సర్పంచ్ గద్ద కుమారస్వామి..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్:-

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు ముందుకొచ్చి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ములుకనూరు సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రోమోర్ కొప్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఆర్వో ప్లాంట్‌ను ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ ఎన్. హరి, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్, కొప్పూర్ గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి హాజరై ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కొప్పూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సహకార సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ భాగంగాసర్పంచ్ గద్ద కుమారస్వామిగ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ.. కొప్పూర్ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కోరమండల్ సంస్థకు, ములుకనూరు సహకార సంఘం ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామానికి అవసరమైన సదుపాయాల కల్పనకు సంస్థలు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలు ఆర్వో ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. పలువురి హాజరుఈ కార్యక్రమంలో ములుకనూరు సహకార సంఘం డైరెక్టర్ మండ శ్రీనివాస్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు శివశంకర్‌రెడ్డి, హరిబాబు, కొప్పూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సంగేం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు కొయ్యడ జనార్ధన్, గద్ద రాజమణి, ఎంసీ సభ్యుడు మండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రచ్చ సంపత్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు 20 బోగీలు పునరుద్ధరించాలి

- టికెట్ ధరలు తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి తేవాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సికింద్రాబాద్--నాగ్‌పూర్ మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గతంలో మాదిరిగా 20 బోగీలను పునరుద్ధరించాలని, టికెట్ ధరలను తగ్గించి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. 20101/20102 నంబర్లతో నడుస్తున్న సికింద్రాబాద్--నాగ్‌పూర్--సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభంలో 20 బోగీలతో నడిపించారని, ప్రస్తుతం కొన్ని అనివార్య కారణాలతో ఎనిమిది బోగీలకే పరిమితం చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ రైలులో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో టికెట్లు లభించక అనేకమంది వెయిటింగ్ లిస్టులో ఉండిపోతున్నారని తెలిపారు. ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులతో పాటు వివిధ అవసరాల కోసం ప్రయాణించే ప్రజలు సీట్లు లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రైలులో తగినన్ని సీట్లు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డు మార్గాన్ని ఆశ్రయించాల్సి వస్తోందని, దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే వందే భారత్ రైలు టికెట్ ధరలు అధికంగా ఉండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గతంలో మాదిరిగా 20 బోగీలను పునరుద్ధరించేలా రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణను కోరారు. టికెట్ ధరలను తగ్గించి అన్ని వర్గాల ప్రజలకు ఈ రైలు ప్రయాణం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గ్రామాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తాం..
- కూసుమంచి మండలం గోరీలపాడు తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి.




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ కూసుమంచి అక్టోబర్ 26(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండలం గోరిల్లపాడు తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామానికి డబల్ రోడ్డు, పొలాలకు వెళ్లే దారులు, స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. వా2, వా3, వా1 లలో అర్హులైన పేదవాళ్లకు ఎవరికైనా పొరపాట్లు ఉంటే సరిదిద్ది ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నవారికైనా, అర్హులైతే ఈ ప్రభుత్వంలో ఇళ్లు ఇవ్వకుండా ఉండేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, ఇప్పుడు రెండో విడత, ఆపై మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, స్థానిక సర్పంచ్ బానోత్ సరస్వతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలపాలి

- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయాల సేకరణ



మద్నూర్ / అక్టోబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలపాలనే డిమాండ్‌పై పరిపాలనా స్థాయిలో ప్రక్రియ ముందుకు సాగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మద్నూర్ మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఈ అంశంపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, వాటిని మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని స్థానిక తహసీల్దార్‌కు ఆదేశాలు వచ్చినట్లు సమాచారం.

గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణ

మద్నూర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహించి, మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలపాలనే అంశంపై గ్రామస్థుల అభిప్రాయాలు, సూచనలు సేకరించనున్నారు. అనంతరం సేకరించిన అభిప్రాయాలు, సంబంధిత తీర్మానాల ప్రతులను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించనున్నారు.

మద్నూర్ నుంచి నిజామాబాద్ కేవలం 70 కిలోమీటర్లు

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలపాలనే డిమాండ్‌ను మాష్కల్వార్ శివాజీ అప్ప ముందుకు తీసుకొచ్చారు. మద్నూర్ నుంచి నిజామాబాద్ నగరం సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉందని, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో చేర్చడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు వూర్తి చేసుకోవడానికి ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని, సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని స్థానికులు ఆశిస్తున్నారు.

ప్రజాభిప్రాయాల ఆధారంగా తదుపరి చర్యలు

గ్రామసభల్లో సేకరించిన ప్రజాభిప్రాయాలు, సూచనలు, తీర్మానాలను సంబంధిత అధికారులు తదుపరి పరిశీలన కోసం ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలిపే అంశంపై తుది నిర్ణయం ప్రభుత్వం, సంబంధిత అధికారుల పరిధిలో ఉంటుంది. గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలు అధికారుల దృష్టికి చేరుతాయని, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఖర్గేతో జనక్ ప్రసాద్ భేటీ..
తెలంగాణ రాజకీయ అంశాలపై చర్చ



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డితో కలిసి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ, భారత జాతీయ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) మధ్య ఉన్న సంబంధాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. కార్మిక సంఘాలు, రాజకీయ నాయకత్వం మధ్య సమన్వయం నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) పాలక మండలి సభ్యుడు సత్యజిత్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేజీ సిరిపురంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

•అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి

•ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా అక్టోబర్ 26 (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గంలోని వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి,

నమోదు వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని గ్రామాలను క్లస్టర్లుగా విభజించి, ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులందరినీ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఆయా బూత్‌ల బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌కు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అర్హులైన పట్టభద్రులెవరూ నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని స్పష్టం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

పైప్ లైన్ వేశారు ప్యాచ్ వర్క్ మరిచారు

•ఆంజనేయులు సాగర్



అంజయ్యనగర్ డివిజన్ ప్రతినిధి అంజయ్యనగర్ పరిధిలోని సిద్ధిక్ నగర్ కాలనీలో కొన్ని నెలల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్ మార్పు పనులు చేపట్టారు. అయితే, ఆ పనుల అనంతరం చేపట్టాల్సిన రోడ్డు ప్యాచ్ వర్క్‌ను పూర్తి చేయకుండా వదిలేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డ్రైనేజీ నీరు పొంగిపొర్లిన సమయంలో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో కాలనీవాసులు నిత్యం అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యను అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ విక్రమ్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ప్యాచ్ వర్క్‌ను తక్షణమే పూర్తి చేసి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు.ఈ సమస్యపై మేనేజర్ విక్రమ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ కాలనీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సదర్ రాము, రాజేందర్ రెడ్డి, రోహిత్ సాగర్, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధమ్మచక్ర అనుప్రవర్తన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

•సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అశోక విజయదశమి సందర్భంగా ఈ నెల 29న నిర్వహించనున్న 70వ ధమ్మచక్ర అనుప్రవర్తన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బంజిని దీక్షా భూమి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు కవాతు, ర్యాలీ ప్రారంభమై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు.బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, అంబేద్కర్ అభిమానులు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొణిజర్ల మండలంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

•ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,

•సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో

•కాంగ్రెస్‌లో చేరిన 500 కుటుంబాలు..



ఖమ్మం/వైరా అక్టోబర్ 26 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కొణిజర్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొణిజర్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బోడపోతుల బాబు, డేరంగుల వెంకటరమణ బ్రహ్మం ఆధ్వర్యంలో సుమారు 500 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ, అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కొణిజర్ల మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రజలకు సేవ చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సవాళ్ల నాగేశ్వరరావు, టిపిసిసి వైరా నియోజకవర్గ నాయకులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాంపూడి రోశయ్య, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఎన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, సర్పంచులు సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బూరి నరహరి, వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, కొనిజర్ల మండల నాయకులు చిరంజీవి, చింతనిప్పు నరసింహారావు, రాయల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొప్పూర్‌కు కోరమండల్ చేయూత ఆర్వో ప్లాంట్ ప్రారంభం

•గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం: •ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి..

•గ్రామ అభివృద్ధికి సంస్థల సహకారం అభినందనీయం: సర్పంచ్ గద్ద కుమారస్వామి..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ అక్టోబర్ 25/అక్షరం న్యూస్:-

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు ముందుకొచ్చి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ములుకనూరు సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రోమోర్ కొప్పూర్ గ్రామలో ఏర్పాటు చేసిన ఈ ఆర్వో ప్లాంట్‌ను ముఖ్య అతిథులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ ఎన్. హరి, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్, కొప్పూర్ గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి హాజరై ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ...

గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కొప్పూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సహకార సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ భాగంగా

సర్పంచ్ గద్ద కుమారస్వామి


గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ.. కొప్పూర్ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కోరమండల్ సంస్థకు, ములుకనూరు సహకార సంఘం ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామానికి అవసరమైన సదుపాయాల కల్పనకు సంస్థలు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలు ఆర్వో ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు.

పలువురి హాజరు

ఈ కార్యక్రమంలో ములుకనూరు సహకార సంఘం డైరెక్టర్ మండ శ్రీనివాస్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు శివశంకర్‌రెడ్డి, హరిబాబు, కొప్పూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సంగేం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు కొయ్యడ జనార్దన్, గద్ద రాజమణి, ఎంసీ సభ్యుడు మండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రచ్చ సంపత్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



ఖమ్మం / స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 26 (అక్షరం న్యూస్)

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సోమవారం రాత్రి జూమ్ మీటింగ్ నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలపై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు 24/7 ప్రాతిపదికన కంట్రోల్ రూమ్‌ను మూడు షిఫ్టులలో నిర్వహించాలని అన్నారు. విపత్తు నిర్వహణలో క్షేత్రస్థాయిలో తహసీల్దార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. విద్యుత్, తాగునీరు, మత్స్య, సాగునీరు, అగ్నిమాపక, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో తహసీల్దార్లు సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పాలేరు, వైరా రిజర్వాయర్ల వద్ద నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు ఓవర్‌ఫ్లో అయ్యే ముందు దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చు నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నింపాల్సిన చెరువులను ముందే నింపుకోవాలని సూచించారు. ఖమ్మం, ఎదులాపురం మున్సిపల్ కమిషనర్లు మున్నేరు వాగు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్స్, జేసీబీలు, ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. భారీ ఈదురుగాలులు గంటకు 60-70 కి.మీ. వీచే అవకాశం ఉన్నందున రహదారులపై చెట్లు కూలిపోతే వెంటనే తొలగించడానికి వుడ్ కటింగ్ మెషిన్లతో సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వాగులు, కాజ్‌వేలు, రహదారుల వద్ద కాపలా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు.

గ్రామాలు, పట్టణాల్లో ప్రమాదకరంగా ఉన్న పాత/శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అందులో నివసించే వారిని, ఒంటరిగా ఉన్న వృద్ధులను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వర్ష తీవ్రతను బట్టి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని స్థానిక సీడీపీఓలు, ఎంఈఓలకు ఇస్తూ, ముందస్తుగా రాత్రి లేదా ఉదయాన్నే నిర్ణయం తీసుకుని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అధికారులందరూ తమ హెడ్‌క్వార్టర్స్ అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు సహాయం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

కబడ్డీలో.. నైపుణ్యతను ప్రదర్శించాలి

● జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 26: ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఈ నెల 28 నుండి 30 వరకు జరిగే 73వ సీనియర్ ఉమెన్ అంతర్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్లో క్రీడాకారిణులు అత్యుత్తమ క్రీడ నైపుణ్యతను ప్రదర్శించి జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపులో సీనియర్ ఉమెన్ అంతర్ జిల్లా టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారిణుల తుది జట్టును సోమవారం ఎంపిక చేశారు. ఎంపికయిన క్రీడాకారిణులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య ప్లేయింగ్ కిట్ ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, కబడ్డీ కోచ్ జెనిగల రాజు, యాకస్వామి, పిఈటీలు పండుగ శ్రావణ్, టి.మ హేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి అక్కసుతోనే మాపై అసత్య ప్రచారాలు

ఆడెపు వెంకటేష్‌పై పరువునష్టం దావా వేస్తాం●-కల్లెపల్లి అశోక్, శ్రావణ్, నవీన్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 26 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ తమపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ రాఘవపూర్ గ్రామస్తులు కల్లెపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్‌లు పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన అక్కసుతోనే తమపై బురదజల్లుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తమకు ఇల్లు కట్టించానని,బైక్ కొనిచ్చానని అబద్ధాలు చెప్తున్న వెంకటేష్ తన ఇంటి నిర్మాణంలో ఒక్క వీఎస్ఆర్ ఇటుక ఉన్నట్లు నిరూపించినా ఇంటిని తామే స్వయంగా కూల్చేస్తామని సవాల్ విసిరారు.కిరాణా దుకాణం కోసం భార్య పుస్తెలతాడు తాకట్టు పెట్టి,లోన్ తీసుకుని సొంత కష్టంతో బతుకుతుంటే,డబ్బులు ఇచ్చానంటూ తప్పుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని, చెరువు శిఖం భూముల కబ్జా,ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై నిలదీస్తున్నందుకే తమపై కక్షగట్టి అక్రమ కేసులు,గంజాయి పేరిట అసత్య ఆరోపణలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే పోచమ్మ గుడి వద్ద ప్రమాణానికి రావాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేసినందుకు గాను న్యాయపరంగా పరువునష్టం దావా వేస్తామని వారు హెచ్చరించారు

రఘునాథపల్లి ప్రజావాణిలో 11 దరఖాస్తులు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 26: మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజాశాణిలో 11 దరఖాస్తులు వచ్చాయి. ఎంపిడివో కావ్య సేలవులో ఉండడంతో ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ రమేష్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఎఈలు రాహుల్, సయ్యద్ అనన్, పీహెచ్సీ సీహెచ్ఓ రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి పూర్వ వైభవం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి

గొప్ప బౌద్ధ క్షేత్రంగా తీర్చిదిద్దుతాం..

నేలకొండపల్లి బౌద్ధ స్తూప అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ అక్టోబర్ 26(అక్షరం న్యూస్) పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లిలో ఉన్న 3వ శతాబ్దానికి చెందిన చారిత్రక బౌద్ధ స్తూపాన్ని, పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నేలకొండపల్లిలో పర్యాటక సదుపాయాల కల్పన, బౌద్ధ స్థల సంరక్షణ/పునరుద్ధరణ పనులకు మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్తూపాన్ని సుమారు 50-55 సంవత్సరాల క్రితం నేలకొండపల్లి గ్రామంలో గుర్తించారని, దేశంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్తూపాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధిని ప్రారంభించినప్పటికీ పనులు పూర్తి చేయలేకపోయాయని అన్నారు. స్తూపం చుట్టూ ఉన్న ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో పురావస్తు శాఖ అధికారులు గతంలో జరిపిన తవ్వకాల్లో ఎన్నో పురాతన వస్తువులు లభ్యమయ్యాయని, వాటిని భద్రపరిచేందుకు స్థానికంగా వసతులు లేకపోవడంతో హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన బౌద్ధ మతస్థులు, స్థానికుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, రాబోయే రోజుల్లో బౌద్ధ కట్టడాలపై అవగాహన ఉన్న ప్రముఖ నిపుణులను, అధికారులను ఇక్కడికి ఆహ్వానించి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి ఎంత ఖర్చయినా వెనుకాడబోమని, బౌద్ధులకు ప్రత్యేకాకర్షణగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో ఇట్టి ప్రదేశాన్ని గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ శాఖ డైరెక్టర్ కుతాడి అర్జున్ రావు, హెరిటేజ్ శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తహశీల్దార్ రాంప్రసాద్, కన్సల్టెంట్ శ్రీనివాస్, టూరిజం డీఈ రామకృష్ణ, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్‌పై సంపూర్ణ హక్కులు కల్పించాలి

● కొమురం భీమ్ ఆశయాలను అమలు చేయాలి: తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్‌పై సంపూర్ణ హక్కులు కల్పించాలని తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొమురం భీమ్ 86వ వర్ధంతి సందర్భంగా సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లోని ఆయన పోరాట స్థలంలో పలువురు నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.గోండు ఆదివాసీ సమాజంలో జన్మించిన కొమురం భీమ్ నిజాం పాలనలో ఆదివాసీలు ఎదుర్కొన్న అన్యాయాలు, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడయ్యారని గోడం గణేష్ పేర్కొన్నారు. నీరు, అడవి, భూమిపై ఆదివాసీల హక్కుల సాధన కోసం ఆయన ఇచ్చిన 'జల్, జంగల్, జమీన్' నినాదం ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అటవీ హక్కుల చట్టం--2006 ప్రకారం తెలంగాణలోని అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, అస్తిత్వం, స్వయం పాలన హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఆదివాసీ ప్రాంతాల్లో భూముల ఆక్రమణలను అరికట్టాలని, పోడు సాగుదారులపై అటవీ అధికారుల వేధింపులు, హక్కుల ఉల్లంఘనలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 49వ జీవోను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్, పంచాయతీల విస్తరణ చట్టం (పెసా), అటవీ హక్కుల చట్టం లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు (చంద్రన్న), శంకరన్న, జన తెలంగాణ పార్టీ నాయకుడు బాల్నే అజయ్ కుమార్, తుడుం దెబ్బ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు గేడం గోపీచంద్, రాష్ట్ర కార్యదర్శులు గంట సత్యం, అర్మా శేషారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కేటాయించిన అసైన్మెంట్ భూములను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు



మద్నూర్ / అక్టోబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

పేదలకు ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్మెంట్ భూములను వెంటనే లబ్ధిదారులకు అప్పగించి, అక్రమ సాగు నుంచి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డొంగ్లీ మండలం మాధన్ హిప్పరగా గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

పట్టాలు ఉన్నా.. చేతికి అందని భూములు!

గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో ప్రభుత్వం మాధన్ హిప్పరగా గ్రామ పరిధిలోని రెండు సర్వే నంబర్లలో మొత్తం 10 ఎకరాల భూమిని గ్రామ ప్రజలకు ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించింది. ఈ భూమికి సంబంధించి లబ్ధిదారులకు పట్టాలు కూడా అందజేసినప్పటికీ, ఇప్పటివరకు వారికి స్థలాలను స్వాధీనం చేయలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిలో ఓ వ్యక్తి ఏటా రెండు పంటలు సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలు భూ భారతి రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదై ఉన్నాయని, అయినప్పటికీ అసలైన లబ్ధిదారులకు భూమి అందుబాటులోకి రాకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన

తమకు కేటాయించిన భూమిని స్వాధీనం చేసుకోవడానికి గ్రామస్థులు పలుమార్లు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా, ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ భూమిలో సాగు కొనసాగుతోందని ఆరోపించారు.

మండల స్థాయిలో న్యాయం లభించకపోవడంతో చివరకు జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణి ద్వారా ఆశ్రయించాల్సి వచ్చిందని గ్రామస్థులు వివరించారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు న్యాయం చేయాలి

జిల్లా అధికారులు తక్షణమే స్పందించి రెండు సర్వే నంబర్లలోని భూమిని పరిశీలించాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అసలైన లబ్ధిదారులకు అప్పగించాలని గ్రామస్థులు కోరారు. భూమిలో అక్రమ సాగును అరికట్టి,

తదుపరి పంట సాగు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు అందించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ ప్రజావాణి ఫిర్యాదులో వి. గంగారాం, షేట్కార్ హన్మంత్, లక్కావార్ విట్టల్, జి. సుధాకర్, గైక్వాడ్ మరిబా, గైక్వాడ్ బలరాం, మీసలే గంగాధర్, గైక్వాడ్ పెద్ద యాదవ్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడికి ఇండియా స్కూల్ లీడర్షిప్ అవార్డు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 26: జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కందగట్ల గణేష్ కు ఇండియా స్కూల్ లీడర్షిప్ అవార్డు లభించింది. వరల్డ్ అలయన్స్ ఆఫ్ స్కూల్ ప్రిన్సిపాల్స్(డబ్ల్యూఏస్పి) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లోని సీ.డీ. దేశముఖ్ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కందగట్ల గణేష్ కు డబ్ల్యూఏస్పి వ్యవస్థాపకురాలు డాక్టర్ దీప్ శిఖా పాఠక్, ఏఏఎఫ్టీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సందీప్ మార్వా, అమెరికా ప్యూర్టోరికోకు చెందిన ప్రమ ఖ విద్యావేత్త డాక్టర్ వర్జీనీయా రివేరా ఇండియా లీడర్షిప్ అవార్డును అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా విద్యా నాయకులను అనుసంధానిస్తూ విద్యారంగంలో నూతన ఆలోచనలు. నాయకత్వ లక్షణాలు, పరస్పర సహకారాన్ని పోత్సహించడమే లక్ష్యంగా డబ్ల్యూఏస్పీ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖ విద్యావేత్తలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యారంగ ప్రతినిధులు ఈ 'సమ్మిట్' లో పాల్గొన్నారు. వెల్ది మోడల్ స్కూల్లో ఆంగ్ల బోధనతో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం.. సృజనాత్మకతను పె పొందించడం, పోటీ పరీక్షలకు మార్గనిర్దేశం చేయడం, నూతన బోధనా పద్ధతులను అనుసరించడం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేందుకు కందగట్ల గణేష్ కృషి చేయడం అభినందనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు. అవార్డు అందుక న్న గణేష్ ను వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తో పాటు సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609